కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 19 డిసెంబర్ 2025

## పోక్సో కేసులో నిందితుడు అరెస్ట్

**కలికిరి, డిసెంబరు 18 , ప్రభాతవార్త:**

పోక్సో కేసులో 11 నెలలుగా పరారీలో ఉన్న నిందితుడును గురువారం ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం పీలేరు కోర్టుకు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గడి గ్రామానికి చెందిన యువకుడు మైనర్ బాలికను ప్రేమిస్తున్నానంటూ పెళ్లి చేసుకుంటానంటూ అత్యాచారం చేశాడు. దీంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిందితుడుపై కేసు నమోదు చేశారు. కానీ అప్పటి నుంచి నిందితుడు బెంగళూరు, గోవా, దార్వాడ్, ముంబై వంటి ప్రదేశాల్లో దాక్కుంటూ కనపడకుండా పరారీలో ఉన్నాడు. ఇటీవల అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా డీఎస్పీ కృష్ణమోహన్, కలికిరి సీఐ కె.రామచంద్రలు స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఎట్టకేలకు గురువారం కలికిరి-కలకడ రోడ్డు మార్గంలోని అయోధ్య బస్టాప్ వద్ద నిందితుడును డీఎస్పీ కృష్ణమోహన్ కలికిరి సీఐ రామచంద్రలు అరెస్టు చేశారు. రిమాండ్ నిమిత్తం వాల్మీకిపురం కోర్టుకు తరలించారు. ఎన్నో రోజులుగా పరారీలో ఉన్న నిందితుడిని ఇటీవల బాధితులు ఫిర్యాదు మేరకు సీఐ రామచంద్ర అతి తక్కువ రోజుల్లో నిందితుడిని అరెస్టు చేయడంపై అన్నమయ్య జిల్లా డీఎస్పీ, కలికిరి సీఐని పోలీసు ఉన్నతాధికారులు, మండల ప్రజలు సైతం అభినందిస్తున్నారు. ఇదే తరహాలో కలికిరి ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలు ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని పలువురు సీఐ రామచంద్రను కోరుతున్నారు.

## మోడల్ స్కూల్లో ఆధార్ స్పెషల్ క్యాంప్

**నిమ్మనపల్లి డిసెంబర్ 18 ప్రబాత వార్త**

నిమ్మనపల్లి మండల కేంద్రంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ఆధార్ స్పెషల్ క్యాంప్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని స్థానిక ఎంపీడీవో ఫక్రుద్దీన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమేష్ బాబు మండల డిప్యూటీ ఎంపీడీవో మండల ఆఫీసర్ లక్ష్మిపతి యాదవ్ లు సందర్శించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఆధార్ స్పెషల్ క్యాంపును వినియోగించుకోవాలని వారు సూచించారు.




# ప్రజా పోరాటంతోనే జిల్లా కేంద్రం సాధ్యం

### నేడే రాజంపేటలో ప్రజా గర్జన

**రాజంపేట,డిసెంబర్ 18 ప్రభాతవార్త**

మీ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం పోరాడండి. పోరాటంతోనే ఏదైనా సాధ్యం. ప్రజలు పిడికిలి బిగించి నేడు జరిగే ప్రజా గర్జనకు తరలివచ్చి ప్రభుత్వానికి ప్రజల భావోద్వేగాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కూటమినేతలు పిలుపునిచ్చారు. ఎనిమిదో రోజు గురువారం రాజంపేటలో జరిగిన జెఏసి నిరాహార దీక్షలో సీనియర్ నేత ఎస్ఎస్ పంత్ ,రాష్ట్ర క్షత్రియ సంఘం డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, సీనియర్ జర్నలిస్టు కళాంజలి అప్పారావు, పలువురు నేతలు రైతులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ పంత్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంకు రాజంపేటకు అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొన్నారు. బ్రిటిష్ హమ్ నుంచి రాజంపేట రెవెన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్ గా,పార్లమెంట్ నియోజక కేంద్రంగా, పుష్కలమైన నీటి సౌకర్యం, రైల్వే, రోడ్డుతో పాటు అతి సమీపంలో విమాన సౌకర్యం నా ఏకైక కేంద్రమని పేర్కొన్నారు. పాలకులు జిల్లా కేంద్రం ఎంపిక చేసే ముందు ఒకటి నాలుగు సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఒకసారి అనాలోచితం నిర్ణయం తీసుకుంటే ప్రజలు ఎంత ఇబ్బంది పడతారో ఆలోచించాలన్నారు. ప్రజలు రోడ్డు మీదకు రావలసిన పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు. రాజంపేట జిల్లా సాధన జేఏసీ రిలే నిరాహార దీక్ష శిబిరానికి కళాకారుల సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పార్లమెంటరీ సభ్యుడు యల్లటూరు శ్రీనివాసరాజు కళాకారులను అభినందిస్తూ పూలమాలలతో సత్కరించారు. జేఏసీనేతలు మాట్లాడుతూ ప్రభుత్వం కు వినపడేలా ప్రజలు స్వచ్ఛందంగా ప్రజా గర్జనకు తరలివచ్చి ఉద్యమాన్ని జయప్రదం చేయాలని పిలుపు



నిచ్చారు. ప్రజా గర్జనకు అన్ని వర్గాల వారు సహకరించి ఉద్యమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ మేరకు జేఏసీ నేతలు అన్ని వర్గాల వారిని స్వయంగా కలిసి ప్రజా గర్జనకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ , పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు ,డాక్టర్ నవీన్ ,అబూబకర్ ,సమ్మెట శివప్రసాద్, గులకల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ రాకెట్ కేసులో డాక్టర్ శాశ్వతీని 24 వరకు అరెస్ట్ చేయొద్దు అంటూ హైకోర్టు ఆదేశాలు

**మదనపల్లి క్రైమ్ డిసెంబర్ 18 ప్రభాతవార్త.**



రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ కేసులో ఎనిమిదవ నిందితురాలుగా ఉన్న డాక్టర్ శాశ్వతీని ఈనెల 24 వరకు అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఇంటీరిమ్ రిలీఫ్ ఆర్డర్ ను జారీ చేసింది. కిడ్నీ రాకెట్ కేసులో డాక్టర్ శాశ్వతి నిందితురాలుగా ఉండడంతో పరారీ లో ఉంది. ఆమె కోసం పోలీసులు గాలింపులు చేస్తుండగా ముందస్తు బెయిల్ కోసం డాక్టర్ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు ఈనెల 24 కేసును వాయిదా వేస్తూ, ఇప్పటివరకు డాక్టర్ శాశ్వతీని అరెస్టు చేయొద్దు అంటూ ఆదేశాలు జారీ చేసిందని న్యాయవాది జితేందర్ తెలిపారు.

### విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచేందుకు

## వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలు



విజ్ఞాన ప్రదర్శనను వీక్షి స్తున్న ఎంఈఓ, అధ్యాపకురాలు

**పీలేరు డిసెంబర్ 18 ప్రభాతవార్త;**

విద్యార్థుల్లోని నైపుణ్యతను వెలికి తీయడానికి వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతోందని మండల విద్యాశాఖ అధికారిణి 02 పద్మావతి తెలిపారు. గురువారం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల స్థాయి వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలను పీలేరు బాలికల జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో విద్యార్థులు ప్రతిభ కనబరచడానికి వీలుగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఉపయోగపడతాయని అన్నారు. పీలేరు మండల పరిధిలోని 15 ఉన్నత పాఠశాలలు, 4 గురుకుల పాఠశాలల విద్యార్థులు సృజనాత్మకతతో విజ్ఞాన శాస్త్ర నమూనాలను ప్రదర్శించారు. పాఠశాలల వారిగా విద్యార్థులు చేసిన ఈ వస్తు ప్రదర్శనల ఎన్నిక చేయడం కోసం న్యాయ నిర్ణయాలగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అధ్యాపకులు పి. భాస్కర్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకురాలు దివ్యశ్రీ వ్యవహరించారు. మండలంలో 19 పాఠశాలలకు గాను 85 నమూనాలను ప్రదర్శించారు. ప్రదర్శనలో పీలేరు బాలికోన్నత పాఠశాల విద్యార్థిని భవిత, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థిని షఫాఅల్మా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ముజామిల్లా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని టిఆర్ హేమశ్రీ, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థిని ప్రసన్న, కోటపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం. సిరి, స్థానిక ప్రధాన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్ ఫరీన్ ఏడు విభాగాల్లో ఒక్కొక్కరు చొప్పున జిల్లా స్థాయికి ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు, సిఆర్పిలు జలకనూరి మురళీధర్ రాజు, నాగరాజ, మాధవి, శ్వేత, భవితా ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజంపేట కోసం ర్యాలీ




**నందలూరు , డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని జ్ఞాన దీప్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు గురువారం ఆ పాఠశాల కరస్పాండెంట్ అద్దంకి జానకినాథ్, ప్రిన్సిపల్ నిడిగింటి లక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పాఠశాల నుంచి నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం వరకు నినాదాలతో సాగింది. అనంతరం స్థానిక బస్టాండ్ కూడలిలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అద్దంకి జానకినాథ్ మాట్లాడుతూ మూడు నియోజకవర్గాలతో ఉన్న అన్నమయ్య జిల్లాకు రాజంపేట మధ్యస్థంగా ఉంటుందన్నారు. దీంతోపాటు రైలు మార్గం, ఎన్నో మౌలిక వసతుల తోపాటు రెండు విమానాశ్రయాలకు దగ్గరగా ఉందన్నారు. ఎన్నో సదుపాయాలు ఉన్న రాజంపేట ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ర్యాలీలో ఉపాధ్యాయులు కే. వెంకటరమణ, లక్ష్మి నరసమ్మ, దివ్య, మీనా, రాజమ్మ, సుహాసిని, తులసి, సురేష్, అరుణ్ పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



**రాజుపాళెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**

21వ తేదీ నిర్వహించు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంను విజయవంతం చేయాలని డాక్టర్ హనీఫ్ బాబా తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పల్స్ పోలియో కార్యక్రమం పైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి హనీఫ్ బాబా మాట్లాడుతూ 21వ తేదీ ఆదివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేసి 100!! ఫలితంసాధించాలని, దీనికి ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు సమన్వయతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. డాక్టర్ నిఖిల మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించాలని, ఇది అందరి బాధ్యత అని ఆమె తెలిపారు. 21వ తేదీ ఏదైనా కారణాలు చేత పోలియో చుక్కలు వేయించడం కుదరకపోతే వారిని గుర్తించి 22 మరియు 23 తేదీలలో ఇంటింటికి వెళ్లి వారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభాషిని, జయమ్మ, లక్ష్మీనారాయణ, సరస్వతి, సిహెచ్వోలు ఆరోగ్య, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, ఆయాలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

### బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడికి

## 5 సంవత్సరాలు జైలు - రూ.వెయ్యి జరిమానా

**కడప క్రైం, డిసెంబరు 18 , ప్రభాతవార్త:**

బి.కోడూరు పీఎస్ పరిధిలో 6 సంవత్సరాల క్రితం జరిగిన కిడ్నాప్ కేసులో ముద్దాయికి 5 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ బద్వేలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ వై.జె. పద్మశ్రీ గురువారం తీర్పు ఇచ్చారు. బి.కోడూరు మండలం అక్కులపాలెం గ్రామానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన ఓబయ్య మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసి అనుభవించాలనే ఉద్దేశంతో అహోబిలం తీసుకెళ్లాడు. బాలిక తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సదరు కేసును సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టి చర్యలు తీసుకున్న బద్వేలు రూరల్ సీఐ కృష్ణయ్య, అప్పటి ఎస్సై మద్దిలేటిని కోర్టు కానిస్టేబుల్‌రమణను, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ కిశోర్‌కుమార్‌లను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, వేధింపులకు గురి చేసినా వారిపై రౌడీషీట్ తెరవడంతో పాటు పీడీ యాక్ట్ ప్రయోగించడం జరుగుతుందని హెచ్చరించారు.

## 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

**పీలేరు , డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత లక్ష్యం అలాగే అత్యధిక మార్కులు సాధించాలని డీజీఈబీ సెక్రటరీ తాటిపర్తి గంగాధరం అన్నారు. గురువారం మండలంలోని జంగం పల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏడు సబ్జెక్టులకు సంబంధించి స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో వంద రోజులు యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి 337 ప్రభుత్వ పాఠశాలల్లో స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులను ఏ. బీ గ్రేడ్లు షైనింగ్ స్టార్స్ గాను, సీ, డీ గ్రేడ్లను రైజింగ్ స్టార్స్ గాను విభజించి ప్రతి రోజూ ఒక సబ్జెక్టులో స్లిప్ టెస్ట్ నిర్వహించి మార్కులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. తద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షరీఫ్. లక్ష్మీదేవి, రామ్మూర్తి, అశోక్, పరూక్, తదితరులు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేస్తున్న డీజీఈబీ సెక్రటరీ

## వైవియూలో ప్రారంభమైన 2వ ఫేస్ ఇంటర్ కాలేజియేట్ క్రీడలు

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

యోగి వేమన యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం 2వ ఫేస్ ఇంటర్ కాలేజియేట్ పోటీలు ప్రారంభమయ్యాయి. కబడ్డీ, ఖోఖో, థగ్ ఆఫ్ వార్, చదరంగం, వాలీబాల్ క్రీడలలో పాల్గొనేందుకు గానూ మొదటి రోజు జిల్లాలోని 13 కాలేజీల నుండి 460 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను యోగి వేమన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. జయచంద్ర రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి, ఇంజనీరింగ్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ ఎన్. రఘునాథ్ రెడ్డి క్రీడాకారులను ఉపకులపతికి పరిచయం చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన క్రీడలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతల వివరాలు నేడు మధ్యాహ్నం ప్రకటించి బహుమతి ప్రదానం చేయనున్నారు.



థగ్ ఆఫ్ వార్ ఆడుతున్న క్రీడాకారులు

## స్వామిత్వ గ్రామసభ విజయవంతం

**కలికిరి, డిసెంబరు 18 , ప్రభాతవార్త:**

కలికిరి మండలంలోని మర్రికుంటపల్లె రెవెన్యూ గ్రామంలో స్వామిత్వ కార్యక్రమం మర్రికుంటపల్లె మంరియు మొరంకిందపల్లి గ్రామ పంచాయతీలో గ్రామ కంఠం మరియు జోడించబడిన గ్రామ కంఠ నందు విజయవంతంగా జరిగింది. ఈ నెల 30వ తేదీ లోపు గ్రామ సచివాలయం పంచాయతీ అభివృద్ధి అధికారికి ఏమైనా అభ్యంతరాలను ఇవ్వాల్సిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.భానుమూర్తిరావు గ్రామసభలో తెలిపారు. ఈ గ్రామసభ అధ్యక్షులు మర్రికుంటపల్లె సర్పంచ్ రెడ్డిరామ్, మొరంకిందపల్లి సర్పంచ్ టి.అరుణకుమారి అధ్యక్షతన సభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలకు డిప్యూటీ ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి గంగాదేవి, శ్రీమతి భువనేశ్వరి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అశోక్‌కుమార్, డిజిటల్ అసిస్టెంట్ ఉమామహేష్, వెటర్నరీ అసిస్టెంట్ పవన్, వెల్ఫేర్ అసిస్టెంట్ గుణశేఖర్, నాయకులు చిన్నరెడ్డయ్య, ఎం.ఆనందరెడ్డి, ఎ.చంద్రయ్య, మొరంకిందపల్లి, మర్రికుంటపల్లె సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



లబ్దిదారులకు నోటీసులు అందజేస్తున్న దృశ్యం

## దివ్యాంగులను ఆదరించాలి

**కలసపాడు, డిసెంబర్ 18 ప్రభాతవార్త:**

దివ్యాంగులను ఆదరించి వారి సర్వతో ముఖాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు కలసికట్టుగా పనిచేయాలని ఎంఈఓ పి.ఎం.ప్రేమ్ సాగర్, ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి పేర్కొన్నారు. కలసపాడులోని భవితకేంద్రం నందు నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంనకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రేమ్ సాగర్,రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు, కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు కల్పిస్తుందని, తల్లిదండ్రులు వాటన్నింటినీ సద్వినియోగపరుచుకుని, దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దివ్యాంగ పిల్లలను శారీ రకంగానూ, మానసికంగానూ అభివృద్ధి పరుచు ఒక మంచి సదుద్దేశంతో ఏర్పాటుచేసిన భవిత కేంద్రాలకు దివ్యాంగ పిల్లలను వీలైనంత ఎక్కువగా పంపాలన్నారు. అక్కడ సుశిక్షితులైన టీచర్లు , ఫిజియోథెరపిస్టు వారికి అన్ని రకాలుగా శిక్షణ ఇచ్చి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారన్నారు. ఐఈఆర్టి లు రాజారెడ్డి, జీవన్ లు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల కోసం మేము మా వంతు కృషి చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాకు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిత కేంద్రానికి రావడానికి, దగ్గరలోని పాఠశాలకు రావడానికి దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం ఎస్కార్ట్ అలవెన్స్ ఇస్తుందన్నారు. అదేవిధంగా వారికి అవసరమగు అన్ని రకాల పరికరాలు,యంత్రాలు, సామాగ్రి ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండలశాఖ అధ్యక్షుడు ఎస్. వి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు బాలరాజు నాయక్,గుల్జార్ బేగం, ఆయా విజయమ్మ , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కోడిపందెం, పేకాటపై ప్రత్యేకంగా దృష్టి సారించండి

### సీఐ, ఎస్సైలకు మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర ఆదేశాలు

**ములకలచెరువు డిసెంబర్ 18 ప్రభాతవార్త**

రానున్న సంక్రాంతిని దృష్టిలో ఉంచుకొని కోడిపందెం, పేకాట జూదలపై ప్రత్యేక నిఘా ఉంచాలని మదనపల్లె డిఎస్పి మహేంద్ర సూచించారు. గురువారం మొలకలచెరువు సర్కిల్ కార్యాలయంలో మొలకలచెరువు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలతో నెలవారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అంతే కాకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచి జూదాలు జరగకుండా నిర్వహించకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సిఐలు వెంకటేశులు, గోపాల్ రెడ్డి, ఎస్సైలు నరసింహుడు, పరమేశ్వర్ నాయక్, ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## ముమ్మరంగా బ్యాంకు రుణాల డాక్యుమెంటేషన్.

**తంబళ్లపల్లె డిసెంబర్ 18 ప్రభాతవార్త :**

మండలంలోని మహిళా సంఘాలకు గురువారం ఐకేపి కార్యాలయం లో రుణాల కోసం డాక్యుమెంటేషన్ కార్యక్రమం ముమ్మరంగా జరిగింది. ఉదయం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఏపీఎం గంగాధర్, సీసీలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, భాషలు పలు మహిళా సంఘాలకు డాక్యుమెంటేషన్ పూర్తి చేసి రుణాలకు సహకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు బ్యాంకు లింకేజీ రుణాలు సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సంఘ మిత్రలు, వివో సభ్యులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఎంపికైన అభ్యర్థులకు 9 నెలలు శిక్షణ

**కడప క్రైం, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

జిల్లాకు ఎంపికైన ఎస్సీటీపీసీ అభ్యర్థులు వారికి కేటాయించిన పురుషులకు పీటీసీ కల్యాణిడ్యాం, తిరుపతి, అలాగే మహిళలకు పీటీసీ ఒంగోలుకు ఈ నెల 21వ తేదీ నుంచి 9 నెలలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, స్టైఫండ్, శాలరీ జమ నిమిత్తం ఎస్‌బీఐ అకౌంట్ పాస్‌పుస్తకం, రూ.10వేలు తిరిగి ఇవ్వబడే కాషన్ డిపాజిట్ మరియు మెస్ కోసం, సర్వీస్ బుక్, స్టాంప్ సైజు ఫొటోలు 6, రూ.వంద స్టాంప్ పేపర్ అగ్రిమెంట్ బాండ్ తీసుకురావాలన్నారు. శిక్షణా కేంద్రానికి వెళ్లే అభ్యర్థుల వెంట బంధువులను అనుమతించరన్నారు.



# అపోహలు నమ్మవద్దు - నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం

బద్వేల్ అర్బన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త :



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో కృషి చేస్తున్నామని ఎలాంటి అపోహలు నమ్మవద్దని, తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్‌కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో, తిప్పనపల్లె దళిత వాడలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది బుధవారం నుండి లార్వా, జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సర్వేలో పైపు లీకేజీలు, డ్రైనేజీ సమస్యలు గుర్తించి, సచివాలయ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి వీధిలో తడి ప్రదేశాలలో అబ్జేట్, నీటి కుంటలలో ఆయిల్ బాల్స్, వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు రాజేష్ కుమార్, వినయ్‌కుమార్‌లు మాట్లాడుతూ, గత అక్టోబర్ నుండి డిసెంబర్‌కు వివిధ జబ్బులతో మృతి చెందారన్నారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఇండ్లలోని నీటి ట్యాంకులు తొట్లల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయించుకుంటూ ఉండినప్పుడే ఆరోగ్య సమస్యలు సంభవించవన్నారు, వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమన్నారు ఆహారం తినే ముందర చేతులను పరిశుభ్రంగా కడుక్కొని ఆహారం తినాలని అలాగే ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ఆకుకూరలు గుడ్లు లాంటి ఆహారం తీసుకోవాలన్నారు, ఏదైనా విష జ్వరాలు సంబంధించినప్పుడు రెండు మూడు రోజులు తగ్గకపోతే రక్త పరీక్షలు చేయించుకుంటే అప్పుడు సంబంధించిన వైద్యం అందించినప్పుడు త్వరగా కోలుకోగలుగుతారన్నారు, అనంతరం గ్రామీణ ప్రాంతంలో తిరిగి ప్రజలకు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు, వైద్య సిబ్బంది పనిగంటలే కాకుండా, అవసరమైతే 24 గంటలు పని చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ మహేంద్ర రక్త పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్వో చంద్రావతి, హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య, హెల్త్ అసిస్టెంట్ వీరిజనార్దన్‌రావు, సిహెచ్‌ఓ ప్రభావతి, ఏఎన్ఎం మల్లీశ్వరి, సచివాలయం సెక్రటరీ, ఆశలు పాల్గొన్నారు.

## ఆర్థిక అభివృద్ధి సాధించాలి

తంబళ్లపల్లె డిసెంబర్ 18 ప్రభాతవార్త :



మహిళా సంఘాలు రుణ సౌకర్యం పొంది ఆర్థిక అభివృద్ధి సాధనకు సంఘమిత్రలు కేంద్ర బిందువులుగా నిలవాలని డిఆర్‌డిఏ, పీడి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం తంబళ్లపల్లె, కురబలకోట, పెద్దమండెం మండలాల సంఘమిత్రల సమావేశం జరిగింది. నేడు మహిళా సంఘాలు అన్ని రంగాలుగా అభివృద్ధి బాట పట్టడానికి పునాదులు మీరేనని భవిష్యత్తులో మీ కృషి పట్టుదలతో మరింత అభివృద్ధికి దశ దిశగా మీరే అండగా నిలవాలని సూచించారు.ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మహిళా సంఘాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా, సామాజికంగా పురోగతి సాధించి ప్రతి కుటుంబం ప్రభుత్వం ఆశించిన స్వర్ణాంధ్రకు నిలువుటద్దంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు గంగాధర్, డైరీ ఏపిఎం సుజాత, శ్రీనివాసులు, నరసింహులు సీసీలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, భాష మూడు మండలాల సంఘమిత్రలు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

పెద్దమండెం డిసెంబర్ 18 ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కల్చర్ల ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులకు వైజ్ఞానిక ప్రదర్శనలు ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అలాగే చదువులో కూడా రాణించి ఉత్తీర్ణులై ఉన్నత పదవులు చేపట్టినప్పుడే విద్యార్థులకు తల్లిదండ్రులకు సార్థకత అన్నారు. పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలో ఆకట్టుకున్నాయని ఎంఈఓ 2 రామకృష్ణ అన్నారు. అలాగే ఆ ప్రదర్శనలను ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు చదువులో రాణించే ఉన్నత పదవులు చేపట్టాలని అచ్చర్ల హెచ్ఎం మీనా నాగలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, హేమంత్ కవిత కిరణ్‌కుమారి పాల్గొన్నారు.

## సబ్‌పోస్ట్ ఆఫీస్ విలీనానికి వ్యతిరేకంగా వినతి

కడప కార్పొరేషన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త

కడపలోని ఆల్మాస్‌పేట టౌన్ సబ్‌పోస్ట్ ఆఫీస్‌ను హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో విలీనం చేయనున్న నిర్ణయం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని సంఘ సేవకులు, ముస్లిం సమైక్యా వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలాహుద్దీన్ ఆందోళన వ్యక్తం చేశారు. గత దాదాపు 40 సంవత్సరాలుగా ఆల్మాస్‌పేట టౌన్ సబ్‌పోస్ట్ ఆఫీస్ ద్వారా అగాడి, సాయిపేట, వక్కలపేట, యానాది కాలనీ, బెల్లంమండి వీధి, పెద్దదర్గా సమీప ప్రాంతాలు, వార్త పత్రిక కార్యాలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు విస్తృతంగా పోస్టల్ సేవలు పొందుతున్నారు. ఈ పోస్టాఫీస్ పరిధిలో రికరింగ్ డిపాజిట్ ఖాతాలు, సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు, సుకన్య సమృద్ధి ఖాతాలు, నెలసరి ఆదాయ పథకాలు, కిసాన్ వికాస్ పత్రాలు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ ఖాతాలు, టైమ్ డిపాజిట్ ఖాతాలు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు కలిపి మొత్తం సుమారు 4,952 ఖాతాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. కడప వన్ టౌన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నుంచి వినాయక నగర్, బిల్టప్ వరకు ఎలాంటి పోస్టాఫీస్ లేకపోవడంతో ఆల్మాస్‌పేట టౌన్ సబ్-పోస్ట్ ఆఫీస్ ఒక్కటే ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న పోస్టల్ కేంద్రంగా ఉందని వివరించారు. హెడ్ పోస్ట్ ఆఫీస్ దూరంగా ఉండటంతో మహిళలు, వృద్ధులు అక్కడికి వెళ్లడం చాలా కష్టమవుతుందని, రోజువారీ పోస్టల్ లావాదేవీల కోసం ఈ సబ్-పోస్ట్ ఆఫీస్ ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

గాలివీడు, డిసెంబర్ 18(ప్రభాతవార్త):



మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని వాటికి దూరంగా ఉండాలని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. గురువారం శక్తి టీం సభ్యుల ఆధ్వర్యంలో ఎస్ఐ రామకృష్ణ గొట్టివీడు జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ నేటి సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మహిళలు, బాలికలపై జరిగే నేరాలు, బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన శిక్షలు, సామాజిక నష్టాలపై వివరించారు. ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమను తాము రక్షించుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, బాధ్యతాయుత పౌరులుగా మారాలని శక్తి టీం సభ్యులు పిలుపునిచ్చారు.

## పాడి రైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

చిన్నమండెం డిసెంబర్ 18 ప్రభాతవార్త:



పాడిరైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మండల టీడీపీ అధ్యక్షుడు మూగి రెడ్డెప్ప పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకుసి పాలిమేర పల్లెలో ఆవులకు దాణా పంపని కార్యక్రమం నిర్వహించారు.పాడి రైతులు ప్రభుత్వం తరపున అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమం లో చిన్నమండెం జనరల్ సెక్రటరీ చిన్నక్రిష్ణ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్ టీడీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీల వలస కార్మిక దినోత్సవం

సిద్ధవటం డిసెంబర్ 18 ప్రభాతవార్త



సిద్ధవటం మండల కేంద్రమైన ఎగువపేటలో గురువారం మైనారిటీ, వలస కార్మికుల దినోత్సవం సందర్భంగా కూటమినేత మండల మైనార్టీ నేత గౌస్ బాషా నిరుపేద మైనారిటీ కుటుంబాలకు కూరగాయలు, సరుకులు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ, కార్మికుల దినోత్సవం సందర్భంగా నిరుపేదలైన 35 మైనారిటీ కుటుంబాలను గుర్తించి, పోలీస్ లైన్, ఖలీల్ నగర్, తదితర ప్రాంతాలలో వారికి అండగా పంపిణీ చేపట్టామని నిరుపేదలైన కుటుంబాలను గుర్తించి వయోభారమైన వారికి చేయూతగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇటువంటి సేవా కార్యక్రమాలు రాబోయే రోజుల్లో అన్ని సామాజిక వర్గాల నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి అండగా నిలబడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌస్ బాషా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తకుప్ప తొలగింపు

గాలివీడు, డిసెంబర్ 18(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని పెద్దూరు ఉర్దూ స్కూల్ వద్ద ఉన్న చెత్తకుప్పను పంచాయతీ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ఉర్దూ స్కూల్ ముఖద్వారం నిర్మాణ పనులు జరుగుతున్నందున పాఠశాల ప్రాంగణంలో ఉన్న వ్యర్థాలు, చెత్తను బయట వేయడం జరిగిందన్నారు. ఆ చెత్తకుప్పను గురువారం జేసీబీ యంత్రం, ట్రాక్టర్ల సహాయంతో పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. పారిశుధ్య పనుల అనంతరం దోమల వ్యాప్తిని అరికట్టడం కోసం బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. చుట్టుపక్కల నివాసముంటున్న వాళ్లు పాఠశాల ప్రాంగణంలో చెత్తా వెయ్యవద్దని సూచించారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా జేబీఉల్లా

ప్రొద్దుటూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త



జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రొద్దుటూరుకు చెందిన మైనారిటీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ జబీబుల్లాను నియమించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జెబివుల్లా మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభ్యర్థన మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తనను కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ప్రొద్దుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ మైనార్టీ నాయకులు షేక్ గౌరీ పాల్గొన్నారు.

## తాగునీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం.

తంబళ్లపల్లె డిసెంబర్ 18 ప్రభాతవార్త :



నియోజకవర్గం శాశ్వత రక్షిత తాగునీటి సౌకర్యం కోసం వాటర్ గ్రిడ్ పథకంలో తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా చేపడుతున్న పైపులైన్ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా వాటర్ గ్రిడ్ డి ఈ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాలతో తంబళ్లపల్లె నుండి ఈ పైప్‌లైన్ పనులు శరవేగంగా జరగడానికి పనులు ప్రారంభించినట్లు కాంట్రాక్టర్ దుష్యంత్ తెలిపారు. తెలుగు గంగ నుండి తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాలతో పాటు వెలిగల్లు ప్రాజెక్టు నుండి రాయచోటి నియోజకవర్గం వర్గానికి మొత్తం 3200 కోట్లు తో పనులు ప్రారంభమైనట్లు అధికార యంత్రాంగం తెలిపింది. ఈ వాటర్ గ్రిడ్ రక్షిత తాగునీటి పథకం పూర్తి అయితే భవిష్యత్తులో ప్రతి గడపలో తాగునీటి సమస్య పరిష్కారం కాగలదని స్థానిక టిడిపి నేతలు తెలిపారు.

## మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలోకి మార్చొద్దు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు

మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త :



నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలోకి మార్చొద్దంటూ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు తెలిపారు. గురువారం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలోకి మార్చడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో 17మెడికల్ కళాశాలలను గత ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిందని గత ప్రభుత్వం తీసుకువచ్చిన 107, 108 జీఓలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఈ జీఓలను యదావిధిగా కొనసాగిస్తూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడానికి జిఓనెంబర్ 590ను తీసుకువచ్చారన్నారు. పిపిఐ విధానంతో నిరుపేదలకు వైద్యంతో పాటు విద్య దూరం అవుతుందన్నారు. ప్రైవేటు వ్యక్తుల లాభదాయకానికే ప్రభుత్వం పిపిపి విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రైవేటు వ్యక్తులతో ఆసుపత్రి నడిస్తే కిడ్నీలు వ్యాపారం జోరుగా సాగుతుందన్నారు. అవినీతి తప్పా అభివృద్ధి జరగదన్నారు. ప్రభుత్వం పిపిపి విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజ్, కాంగ్రెస్‌నాయకులు రెడ్డిసాహెబ్, సిపిఐ జిల్లా కార్యదర్శి మహేష్, క్రిష్ణప్ప, మనోహర్‌రెడ్డి, సాంబశివ, వెంకటేష్, శ్రీనివాసులు, చెన్నయ్య, నియోజకవర్గ కార్యదర్శి మురళి, నరేష్, మాదవ్ పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ సభ్యుల దీక్ష విరమణ

రైల్వేకోడూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త



పట్టణంలో ఐదు రోజులుగా ఈ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 5వ రోజు కావడంతో రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న ఆటో యూనియన్ నాయకులు దీక్ష చేపట్టిన విషయం విధితమే ఈ నేపథ్యంలో రైల్వేకోడూరులో ఈజేఏసీ నాయకులు ముత్యాల పెంచలయ్య, ఎస్ఎన్ శ్రీనివాసులు, ఎంవి కుమార్, విక్టరీ నరసింహారెడ్డి, శిరిడి సాయి కళాశాల అధినేత చంగల్ రాజు, ధరణి స్కూలు అధినేత తదితర విద్యాసంస్థల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి వద్దు రాజంపేట ముద్దు అంటూ విద్యార్థుల నినాదాలు హోరెత్తించారు. ఈ కార్యక్రమం అనంతరం గురువారం నిర్వహించిన ఆటో యూనియన్ నాయకులకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హేమరాజ్, నవీన్, పటాన్ మోలా, ఉడుము శివారెడ్డి, జుబేర్ బిజెపి నాయకులు వాకచర్ల సుబ్బారావు, ఐ డాక్టర్ మారెళ్ళ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు నూతన మొబైల్స్

ప్రొద్దుటూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త



అంగన్వాడి కార్యకర్తలకు గతంలో ఇచ్చిన మొబైల్ ఫోన్లు సరిగా పనిచేయకపోవడం వలన సమస్యలను అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలకు నూతన మొబైల్స్ అందిస్తున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు అర్బన్ రూరల్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం నూతన మొబైల్స్ ను అందించారు. నూతన మొబైల్స్ అందుకున్న వారిలో అర్బన్ ప్రాంతంలో 232 మంది రూరల్ ప్రాంతంలో 165 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సిడిపిఓ జి భాగ్యలక్ష్మి సూపర్వైజర్లు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలపై అవగాహన ర్యాలీ

పెనగలూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రభుత్వ డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు పోలియో చుక్కలపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ ఒక ముఖ్య ఉద్దేశం ఈనెల 21వ తేదీ ఆదివారం నాడు మండలంలోని 45 పోలింగ్ బూతులు లో ఐదు సంవత్సరాల లోపల ఉన్న చిన్నపిల్లలకి పోలియో చుక్కలు వేసే కార్యక్రమం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోసూఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఈ చుక్కలు పిల్లల నాడి వ్యవస్థ పై దాడి చేసి పక్షవాతానికి గురి చేసే వైరస్ నుంచి రక్షణ కల్పిస్తాయని కావున ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి దేశాన్ని పోలియో రహితంగా ఉండడంలో భాగ్యస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్‌కు ఈహెచ్ఎస్‌లోని సమస్యలను తొలగించాలి

### జిల్లా జనరల్ సెక్రటరీ మునిగోపాలక్రిష్ణ

మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త :



పెన్షనర్స్‌కు ఈహెచ్ఎస్ లోని సమస్యలను తొలగించాలని పెన్సరన్స్ జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ మునిగోపాలక్రిష్ణ తెలిపారు. పట్టణంలోని జిఆర్‌టి పాఠశాలలో ఆల్‌ఇండియా పెన్షనర్స్‌డేను ఆంధ్రా పెన్షనర్స్ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ ధరమ్స్వరూప్ నకారాను పెన్షనర్స్ పితామహుడని పిలవపడుతారన్నారు. రక్షణశాఖలో ఆర్థిక సలహాదారునిగా పనిచేశారన్నారు. పెన్షనర్స్ హక్కుల కోసం సుప్రీంకోర్టులో రిట్ ఫిటిషన్ వేశారన్నారు. డిసెంబర్ 17న 1982న చారిత్రాత్మకమైన తీర్పు సాధించారన్నారు. ఈ తీర్పు పెన్షన్ రాజ్యాంగ హక్కుగా చేసి లక్షలాది పెన్షనర్స్ జీవితాలు మార్చిందన్నారు. జిల్లా నాయకులు అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, ట్రెజరర్ తిమ్మయ్య, జాయింట్ సెక్రటరీ జగన్‌మోహన్, మహిళా ప్రతినిధి శకుంతలమ్మ, అడహక కమిటీ సభ్యులు శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో పెన్షనర్స్‌డేను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

వీరపనాయనపల్లి డిసెంబర్ 18, ప్రభాతవార్త:



21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీరపునాయునిపల్లె మండల వైద్యాధికారులు మొహమ్మద్ తాహ, డా. ఖాదర్ బాష పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉదయం పల్స్ పోలియో కార్యక్రమంపై సీహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతర సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం సజావుగా అమలయ్యే విధానాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. మొహమ్మద్ తాహ మాట్లాడుతూ, పుట్టిన శిశువుల నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయాలన్నారు. అలాగే డిసెంబర్ 22, 23 తేదీల్లో ఇంటింటికీ తిరిగి ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను ప్రత్యేక బృందాల ద్వారా గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ శ్రీనివాసులు, పీహెచ్ఎన్ మేరీ సువర్ణ, సూపర్వైజర్ యోగేశ్వరయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయండి

కడప కార్పొరేషన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త:



కడపలో 6వ డివిజన్ కొండాయపల్లి నుండి మాచుపల్లి రోడ్ కీ వెళ్ళేదారిలో వీధి దీపాలు అరకొరగా ఉన్నాయని, శీతాకాలం కావడంతో పగటి సమయం తక్కువ ఉంటుందని త్వరగా చీకటి పడడంతో పిల్లలు, మహిళలు, వృద్ధులు వాహనాదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామినేని ప్రవీణ్ నాయుడు అన్నారు. అక్కడ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ అధికారులు కోరారు. ఈ మేరకు గురువారం కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ శీతాకాలం కనుక త్వరగా చీకటి పడటంతో పాఠశాల, ట్యూషన్ ల నుండి వచ్చే విద్యార్థులు, విధులు ముగించుకుని ఇంటికి వచ్చే మహిళలు దారి కనిపించక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ దారి మధ్యలో, స్మశానం ఉండటం, దారిపోడవునా కంప చెట్లు గుంపుగా పెరగడం వలన విష సర్పాలు, కిటకాలతో ఆ దారిలో వెళ్ళేవారికి అపాయంగా ఉంటుందన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో బీజేవైఎం జనరల్ సెక్రటరీ సురేంద్ర, భరత్, వినయ్, చిన్నచౌక్ మండల అధ్యక్షులు రమణ రెడ్డి ఉన్నారు.

## విబిజి ఆర్ఎమ్‌జి బిల్లు ప్రతులు దగ్ధం

మదనపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు నిరసనగా విబిజి ఆర్ఎమ్ జి బిల్లు ప్రతులను వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. మదనపల్లె పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (విబిజి ఆర్ఎమ్ జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నారన్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని తెలిపారు. పని దినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకేనని, ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ, నారాయణ, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బి.రమేష్ బాబు, మంజునాథ, రమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి నుంచి మార్కెట్‌లో వేలంలో మార్పులు

### ఛైర్మెన్ జంగాల శివరామ్

మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న సెక్రటరీ

రైతుల సంక్షేమం కోసం జనవరి 26నుంచి మార్కెట్‌యార్డులో 15 కిలోల క్రేట్‌లను ఏర్పాటు చేసి వేలం నిర్వహించడం జరుగుతుందని మార్కెట్‌యార్డు ఛైర్మెన్ జంగాల శివరామ్ తెలిపారు. గురువారం మార్కెట్‌యార్డులో ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్, డైరెక్టర్లు, అధికారులు కలసి సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ టమోటా రైతాంగానికి లబ్దిపొందేలా ప్రస్తుతం వినియోగిస్తున్న 30కిలోల క్రేట్ తొలగించి 15కిలోల క్రేట్‌లను వాడాలని మార్కెట్‌యార్డు సెక్రటరీ జగదీష్‌కు తెలియజేయడం జరిగిందన్నారు. మండీ యజమానులకు, వ్యాపారస్తులకు తెలియజేసి రైతులకు మంచి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రవాణాకు సంబంధించి కూడా రైల్వే అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. మదనపల్లె, సిటిఎం రైల్వేస్టేషన్ నుండి రైల్ గూడ్స్ ద్వారా టమోటా రవాణా సౌకర్యం కల్పించేందుకు అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. మార్కెట్‌యార్డులో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అదే విధంగా క్యాంటిన్ ఏర్పాటుకు కూడా త్వరలోనే చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మెన్ రామిశెట్టి ఆంజినేయులు, సెక్రటరీ జగదీష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించండి

ఒంటిమిట్ట డిసెంబర్ 18 ప్రభాతవార్త

శ్రీ కోదండరామస్వామి ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం నిత్య అన్నదానాన్ని నిర్వహించేందుకు అన్నదాన కేంద్ర పనులు నిర్వహిస్తున్న తరుణంలో గ్రామానికి చెందిన పామూరు. సుబ్రహ్మణ్యం గురువారం పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ అన్నదాన కేంద్రం నిర్మిస్తున్న స్థలం తనదేనని, గతంలో అక్కడ ఇల్లు ఉండేదని, తనకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా నిర్మాణాలను చేపడుతున్నారన్నారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ సమీపంలో సర్వేనెంబర్ 1500/బి లో19.5 సెంట్లు స్థలం ఉండేదని, రాష్ట్ర విభజన అనంతరం కోదండరామస్వామి ఉత్సవాలు ప్రభుత్వం నిర్వహిస్తున్న తరుణంలో 2014లో నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడంతో ఆ స్థలాన్ని టిడికి ఇచ్చానన్నారు. నేటి వరకు నష్టపరిహారం చెల్లించకుండా ఇప్పటివరకు కూడా టీటీడీ తనకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నాడు. కావున టీటీడీ వారు తన స్థలంలో రేకుల షెడ్లు నిర్మిస్తున్నప్పుడు అడ్డుకోవడం జరిగిందని తనకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి నష్టపరిహారం ఇప్పించి నట్లయితే తనకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలియజేశాడు.

## 21న హిందూ సమ్మేళన కరపత్రం విడుదల

మైదుకూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త:



హిందూ సమ్మేళనం ఈనెల 21న ఆదివారం జరిగే కార్యక్రమానికి కరపత్రం విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో కడప రోడ్డు శివుని మాన్యం వీధి వినాయక గుడి ఆవరణంలో మహిళామూర్తులు, హిందూ సమ్మేళన సమితి సభ్యులు కరపత్రం విడుదల చేసి మాట్లాడుతూ ఈనెల 21న ఆదివారం బద్వేల్ రోడ్డు బ్లూ బెల్స్ హై స్కూల్ నందు జరిగే కార్యక్రమంలో హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమ్మేళనం మన మైదుకూరు పట్టణంలో అందరూ పాల్గొనాలని అంతేకాకుండా ప్రతి గ్రామం నుంచి వందలాది మంది కుటుంబాలతో మరియు బంధుమిత్రులతో పాల్గొనేలా ప్రయత్నం చేయాలని మన హిందూ ఐక్యతను సాధిద్దాం అన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

పెద్దమండెం డిసెంబర్ 18 ప్రభాతవార్త



ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై గురువారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు డాక్టర్ హరి వర్మ అశోక్ చైతన్యాల ఆధ్వర్యంలో సమావేశం మాట్లాడుతూ ఈనెల 21న మండలంలో పల్స్ పోలియో 30 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలో 2890 మందికి పిల్లలకు టార్గెట్గా చేసుకుందామన్నారు. సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ఈ పోలియో చుక్కలను వేయించుకోవాలని అవగాహన కల్పించి అనంతరం పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. 21 ఆదివారం ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని ఆశా వర్కర్లు అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎం లో ఎమ్మెల్ హెచ్‌పిఎల్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పూర్తిస్థాయిలో విజయం సాధించాలని అందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు ఒకవేళ అనివార్య కారణాలవల్ల మిగిలిన వారికి 22 23 తేదీలలో ఇంటింటికి తిరిగి వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ మురళీధర్ సూపర్వైజర్ రమణమ్మ ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడి బాలునికి తీవ్ర గాయాలు

చిన్నమండెం డిసంబర్ 18 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని దర్గా వద్ద గురువారం కుక్కలదాడిలో బాలుడు గాయాలపాలైన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే దర్గా కాలనీలో నివాసం ఉండే కజం ఖాన్ తన కుమారుడు మొహమ్మద్ అలీ ఖాన్ తో కలసి దర్గాకు వెళ్లాడు. ఆ సమయంలో ఒక పిచ్చి కుక్క బాలుణ్ణి కరవడంతో బాలునికి మొఖంపై గాయాలయ్యాయి. బాలుణ్ణి రాయచోటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాలునికి లోతైన గాయాలకు కుట్లు వేసి చికిత్స చేసినట్లు బాలుని తల్లిదండ్రులు వాపోయారు. వేల సంఖ్యలో కుక్కలు ఉన్నాయని, దీంతో ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తాయో అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబధిత అధికారులు చర్యలు తీసుకుని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## మంగంపేట వద్ద రెండు లారీలు డి

ఓబులవారిపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త



ఓబులవారిపల్లి మండలం కడప చెన్నై ప్రధాని రహదారి మంగంపేట వద్ద రెండు లారీలు ఢీకొనడంతో అందులో ఉన్న డ్రైవర్లకు స్వల్ప గాయాలయ్యాయి. ఓవర్ పల్లి ఎస్ఐ మహేష్ తెలిపారు ఆయన వివరాలు మేరకు. లారీలు ఢీకొనడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ట్రాఫిక్ క్లియర్ చేసి కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు లారీలు ప్రమాదం జరిగినప్పుడు ఎదురుగా వస్తున్న లారీ వాహనాలు ఎటువంటి ప్రమాదం జరగకుండా ప్రమాదం తృటిలో తప్పిందన్నారు కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

ప్రొద్దుటూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజల సమస్యలను విజ్ఞప్తులను ప్రజాదర్బార్ ద్వారా స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి గురువారం స్వీకరించనున్నట్లు టిడిపి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. శుక్రవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు.

# దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచిత సహాయ జీవన పరికరాల పంపిణీ






రాయచోటి టౌన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త

సామాన్య జనంలో దివ్యంగులు కూడా ఒక భాగమే అని గుర్తించిన భారత ప్రభుత్వం దివ్యంగుల అభివృద్ధి, పునరావాస సేవలతో పాటు సాధికారత కోసం పాటుపడుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. సామాజిక్ అధికారిత శివిర్ కార్యక్రమంలో గురువారం రాయచోటి జిల్లా కలెక్టర్ కార్యాలయపు ఆవరణంలో కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఎఎల్ఈఎం ఐసీఓ సంస్థ, జిల్లా పరిపాలన, ఏంఎస్‌జేఈ సంయుక్తంగా ఈ సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అతిధి గా హాజరై మాట్లాడుతూ అవయవ లోపాలున్న దివ్యంగులకు కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించే బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. ఒక మంచి ఆలోచనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యరూపమే ఆలింకో సంస్థ అన్నారు. సామాజిక సాధికారిత శివిర్ కి విచ్చేసిన మీ అందరితో మాట్లాడడం చాలా ఆనందంగా ఉందన్నారు. సమాజంలో దివ్యంగులు కూడా ఒకరుగా ఉండాలన్న సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా తీసుకురావడం గర్వించదగ్గ విషయం అన్నారు. దివ్యాంగులు మన సోదరులు వారి జీవితాలను స్వతంత్రులుగా చేయడం, వారిని గౌరవంగా ఉంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రధాని నేతృత్వంలో పేదలు, రైతులు, మహిళల సాధికారితతో పాటు దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం కృషి కృషి చేస్తున్నదన్నారు. అవయవ లోపాలున్న దివ్యంగులకు కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించే బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. ఒక మంచి ఆలోచనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యరూపమే ఆలింకో సంస్థ అన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం దివ్యాంగులు, వయోవృద్ధులకు అవసరమైన సహాయక పరికరాల కొరతను తొలగించి, వారి స్వావలంబనను పెంపొందించడం అని దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్జెండర్‌కు తెలిపారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాలలో 2025 ఆగస్టు 6 నుండి 8 వరకు ఏ డి ఐ పి మరియు ఆర్ వై వి పథకాల కింద అంచనా శిబిరాలు నిర్వహించబడినట్లు ఈ శిబిరాల ద్వారా మొత్తం 832 మంది లబ్ధిదారులను గుర్తించి, రూ.1,21,05,454/ విలువైన 2,292 సహాయక పరికరాలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల చైర్మన్ గడుపూడి నారాయణస్వామి,సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, బ్యాంకింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

# వైసీపీ ప్రభుత్వ తప్పిదాల వల్లే ఈ పరిస్థితి





సిద్ధవటం డిసెంబర్ 18 ప్రభాతవార్త

గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల విభజనలో రాయచోటి జిల్లా కేంద్రంగా ప్రకటించడం వైసిపి తప్పిదం చేసిందని రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించి ఉంటే, ఏ సమస్య ఉండేది కాదని గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం తప్పు చేస్తుందని కడప జిల్లాలో అంతర్భాగమైన ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు అన్నమయ్య జిల్లా రాయచోటిలో విలీనం చేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయం ఎదుట మండల సాధన కొరకై గత 9 రోజులుగా మండల జేపీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి జిల్లాల విభజనలో రాయచోటి జిల్లా కేంద్రంగా ప్రకటించి తప్పు చేసిందని రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించింటే ఈరోజు రోడ్లపైకి ప్రజలు వచ్చేవారు కాదని గత ప్రభుత్వం చేసిన తప్పే రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకోకుండా కడప జిల్లాలో అంతర్భాగమైన సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఎవరి స్వార్థం కోసం విలీనం చేశారో అధికారులు సమాధానం తెలిపాలని తెలిపారు. ఒకప్పుడు జిల్లా కేంద్రంగా పరిపాలన కార్యక్రమాలు కొనసాగించిన సిద్ధవటం చారిత్రాత్మక మండలమని అలాంటి సిద్ధవటాన్ని ఎవరి స్వార్థం కోసం ఈ ప్రాంత వాసులను బలి పశువులు చేసి రాయచోటిలో విలీనం చేసినట్లు గెజిట్ నోటిఫికేషన్ జీవో తీసుకురావడం చారిత్రాత్మక తప్పిదమని కడప రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలు కడప జిల్లాలో అంతర్భాగమే తప్ప ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధంగా ప్రాంతాల వారిగా చిచ్చు పెట్టవద్దని గత వైసిపి ప్రభుత్వం లో ప్రాంతాల వారిగా చిచ్చుపెట్టి అధికారం కోల్పోయిందని రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి అదే గతి పడుతుందని చేసిన తప్పులు సరిదిద్దుకోవాలని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు రాజుల కాలంలో సిద్ధవటం జిల్లా కేంద్రంగా పాలించిన మండలాన్ని వేరే ప్రాంతంలో కలుపుతామంటే ప్రజలు విద్యార్థులు, మేధావులు కళ్ళు మూసుకొని కూర్చోరని ఉద్యమాలు రెట్టింపు చేసి ప్రభుత్వానికి కనువిప్పు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రెండు మండలాలు విభజన చేసేటప్పుడు ప్రజల అభిప్రాయాలు వారి మనోభావాలు సేకరించి నిర్ణయం తీసుకోవాలని సొంత నిర్ణయాలు వల్ల రాబోయే స్థానిక ఎలక్షన్లో తగిన మూల్యం చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు మీరు చేసే పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య, మండల జేపీసీ నేతలు, బండారు రాజగోపాలయ్య, పాలెం నారాయణ, అయ్యవారు నాయుడు జి సిద్దయ్య, కాకర్ల భాస్కర్ రెడ్డి, కొట్టే రాజేష్, విద్యాసంస్థల అధినేతలు, పోలు వెంకటసుబ్బయ్య, బాలు గారి వెంకటసుబ్బయ్య, వినోద్, అనిల్ కుమార్, ఆటో కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్, ఉద్యోగాలపై అవగాహన




రాయచోటి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో గురువారం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం సివిల్ సర్వీసెస్, ప్రభుత్వ ఉద్యోగాలపై కెరీర్ గైడెన్స్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యూఢిల్లీకి చెందిన ఏసీపీ కె. అచిత్‌నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థి దశ నుంచే దృఢమైన కెరీర్ పునాదులు వేయడం ఎంత ముఖ్యమో వివరించారు. కాలం, శక్తి విలువలను గుర్తించి, అనవసరమైన వినోదాలు మరియు ప్రతికూల ఆలోచనల వైపు దారి మళ్లకుండా లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. సివిల్ సర్వీసెస్‌తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలను కూడా మంచి కెరీర్ అవకాశాలుగా పరిశీలించాలని, అదే సమయంలో సాఫ్ట్‌వేర్ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ బహుళ కెరీర్ అవకాశాలను తెరిచి ఉంచుకోవాలని సూచించారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్ ,అర్థమెటిక్ మరియు రీజనింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకుని ఉన్నత స్థానాలు అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి కోసం గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి

లక్కిరెడ్డిపల్లి ; డిసెంబర్ 18, ప్రభాతవార్త

సైన్స్ దిన దినానికి ఎంతో అభివృద్ధి చెందిందని దేశాభివృద్ధి కోసం గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ చక్రి నాయక్ పేర్కొన్నారు. గురువారం ఏపీ మోడల్ స్కూల్లో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని దిన్నే పాడు దేవ్లంపల్లి జాండ్రపల్లి జెడ్పి ఉన్నత బాలుర బాలికల లకిరెడ్డిపల్లి ఉర్దూ హై స్కూల్ ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ అంబేద్కర్ గురుకుల పాఠశాల సుమారు 200 పైగా విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నారు. జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థులు గ్రీన్ ఎనర్జీ కేజీబీవీ విద్యార్థులు షష్టియన్బల్ అగ్రికల్చర్ జాండ్రపల్లి విద్యార్థులు ఎమర్జింగ్ టెక్నాలజీ రిక్రియేషన్ మ్యాథ్స్ ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు హెల్త్ అండ్ హైజిన్ ప్రాజెక్టు ప్రాజెక్టులు తయారు చేశారు జడ్పీ బాయ్స్ లక్కిరెడ్డిపల్లి విద్యార్థులు వాటర్ మేనేజ్మెంట్ కింద తయారు చేశారు. విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను ఎంఈఓ లు ప్రిన్సిపాల్ హెచ్ఎంలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ శాసన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతుందని సైన్స్ ఎంతో ముందుకు వెళ్తుందని విద్యార్థులు తమ మేధా సంపత్తిని వెలుగు పరచి గొప్ప శాస్త్రవేత్తలు కావాలన్నారు. ఇక్కడ ఎంపికైన వారు జిల్లా స్థాయిలో లక్కిరెడ్డిపల్లె మండలం నుంచి ఏడు ప్రాజెక్టులు ఎంపిక అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్య పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సూర్యుడునాయక్ ప్రిన్సిపల్ వరాల రమేష్ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు అధ్యాపకులు రాజశేఖర్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి రాజా షేక్‌దావుద్దీన్ బాలరాజు సురేష్‌బాబు రవీంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.




## టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

కడప కార్పొరేషన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త:




69వ స్కూల్ గేమ్స్ అండర్ 14 జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ యొక్క పోస్టర్ను గురువారం స్కూల్ గేమ్స్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి రాజు ఆవిష్కరించారు. జనవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జమ్మలమడుగు నందలి బాలికల ప్రభుత్వ కళాశాల నందు ఈ పోటీలు జరగనున్నాయి. అందుకుగాను గురువారం స్కూల్ గేమ్స్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి రాజు క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి తగు సూచనలను జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి చంద్రావతి అలాగే టోర్నమెంట్ కార్యదర్శి శివశంకర్‌రెడ్డిలకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ జాతీయ సాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలను నిర్వహించ వలసిన బాధ్యత ఉందన్నారు. దీనికి అనుగుణంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పాఠశాల హెడ్మాస్టర్లు బి. శ్రీనివాసులు రెడ్డి, సుబ్రహ్మణ్యం, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు బాబు, ప్రసాద్ రెడ్డి, శివకృష్ణ, చంద్రమోహన్‌రెడ్డి, రాయుడు, అంకాల్‌రెడ్డి, హేమాంబరెడ్డి, మహేష్, చరణ్, విజయ్‌కుమార్, సుమలత, ఓబులమ్మ, నాగేశ్వరరావు, మురళి పాల్గొన్నారు.

## సైన్స్‌ఫెయిర్‌లో విద్యార్థులు నైపుణ్యం

తంబళ్లపల్లె డిసెంబర్ 18 ప్రభాతవార్త ః



మండలంలోని విద్యార్థులు సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యతోపాటు సైన్స్‌లో నైపుణ్యం సంపాదించి భవిష్యత్తులో సైంటిస్టులుగా ఎదగాలని ఎంఈఓలు త్యాగ రాజు, నాగ సుబ్బరాయుడులు ప్రోత్సహించారు. గురువారం జడ్పీ హైస్కూల్లో 10 పాఠశాలలకు చెందిన విద్యార్థుల సైన్స్‌ఫెయిర్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతి వ్యవసాయం, గ్రీన్ ఎనర్జీ, వాటర్ మేనేజ్మెంట్, హెల్త్, బయోసైన్స్, ప్రయోగాలలో ఉత్తమమైన కంపోస్ట్ స్పిన్నర్ మిషన్, నర్సరీ సప్లయింగ్ ప్రొటెక్టర్, స్మార్ట్ స్పెక్టికల్స్ ఫార్ బ్లైండ్, మోడల్ ఆన్ ద కాంటెక్స్ట్ ఆఫ్ రోడ్ సేఫ్టీ, కన్వర్షన్ ఆఫ్ రైన్ వాటర్ ప్రయోగాలు మోడల్ స్కూల్‌కు చెందిన మహమ్మద్ యునస్, తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్‌కు చెందిన రాకేష్, మధుప్రియ, కన్నెమడుగు హైస్కూల్‌కు చెందిన దిలీప్ కుమార్, చేతన్ రెడ్డిలు ఎంపికయ్యారు. వీరు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులతో పాటు వారిని గైడ్ చేసిన అధ్యాపకులు వైష్ణవి, దేవి హేమలత, రేవతి, నారాయణమూర్తిలను ప్రశంసించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా జూనియర్ కాలేజ్ అధ్యాపకులు, స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం

నిమ్మనపల్లి డిసెంబర్ 18 ప్రభాత వార్త

మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( తెలుగు) ఆవరణం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 1 పద్మావతి, ఎంఈఓ 2 శ్రీ నారాయణ, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవీంద్ర పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. విద్యార్థులు తమ సైన్స్ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. వాటిలో మెరుగైన వాటిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది.

## పిల్లలను బాధ్యతగా చూసుకోవాలి : ఎమ్మెల్యే



పదోన్నతి పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను తల్లికంటే ఎక్కువ బాధ్యతగా చూసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మదనపల్లె ప్రాజెక్టు పరిధిలోని 35మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీనివలన నెలకు రూ.7వేలు జీతం పొందుతున్న మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు పదోన్నతిలో రూ.11,500జీతం అందుకొంటారన్నారు. అంతేకాకుండా అంగన్‌వాడీ కార్యకర్తలు మొబైల్స్‌లో యాప్‌ల నందు వివిధ రకాల డేటాలు చేస్తున్నందున ప్రభుత్వం వారికి 5జి స్మార్ట్‌ఫోన్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 5జి స్మార్ట్ మొబైల్స్‌ను అంగన్‌వాడీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగవేణి, ఏసిడిపిఓ సునిత, సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన ఎంపీ మేడా రఘునాథరెడ్డి

రాజంపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త



తాడేపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాజ్యసభ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించిన ప్రజా సమస్యలను ఎంపీ తో జగన్ చర్చించారు. రానున్న రోజుల్లో అధికార పక్షం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే అంశంపై చర్చించారు.అనంతరం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన వైసీపీ ముఖ్య నేతల విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్‌లు, ఎంపీలు, శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలనకు సమిష్టి కృషి



పీలేరు డిసెంబర్ 18 ప్రభాతవార్త:

పోలియో వ్యాధి నిర్మూలన అందరి ధ్యేయం అలాగే పిల్లల నాడీ వ్యవస్థ దెబ్బతిని అంగవైకల్యానికి దారి తీసే పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రజలందరి సహకారం అవసరమని మండల అభివృద్ధి అధికారి శివశంకర్ డాక్టర్ శ్రీగిరీష, డాక్టర్ రాధామాధవి తెలిపారు. గురువారం పీలేరు ఎంపీడిఓ కార్యాలయ సమావేశ భవనంలో పోలియో నిర్వహణ టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21న ఆదివారం జరిగే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేద్దామని అన్నారు. మండల పరిధిలోని 05 సం: పిల్లలు 7,896 మంది పిల్లలను లబ్ధిదారులుగా గుర్తించామని, వీరి కోసం 44 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటిలో సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. సమావేశములో పాల్గొన్న వ్యాక్సినేటర్స్ కి పిల్లలకు వ్యాక్సినేషన్ చేయు సమయంలో తీసుకోవలసిన మెలకువలు గురించి డాక్టర్లు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పోలియో చుక్కల కార్యక్రమ జయప్రదం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఐసిడిఎస్, సిడిపిఓ రాజమ్మ వ్యాక్సినేషన్ పల్స్ పోలియో జయప్రదానికి అందరూ కలిసికట్టుగా బాధ్యత వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా సాగిన జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

బాషా అథ్లెటిక్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక టీవీఆర్ హైస్కూల్ సమీపంలో బాలురకు, బాలికలకు నిర్వహించిన జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు విజయవంతం అయ్యాయి. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు కరపత్రాలు అందించబడ్డాయి. ఈ క్రీడలలో రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారుల వివరములు 16 లోపు బాలురు 2 కిలోమీటర్ల పి ఇస్మాయిల్, పి ఫరీద్ భాష 18 లోపు బాలురు 6 కిలోమీటర్ల ఎస్ షాహిద్, వి పవన్, 20 లోపు బాలురు 8 కిలోమీటర్ల ఎల్ రాంభూపాల్ రెడ్డి, ఎస్ దాదా దస్తగిరి, పురుషుల 10 కిలోమీటర్లు హర్ష, 16 లోపు బాలికల కిలోమీటర్లు ఎస్‌లాల్ బి, షేక్. ఫాతిమా నస్రిన్ 18 లోపు బాలికలు 4 కిలోమీటర్ల ఎం రాధా, ఎస్ షాహిన్ ఈ క్రీడాంశాలు నిర్వహించబడ్డాయి ఇందులో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కాబడ్డారు వీరిని 24 వ తేదీ బుధవారం కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్(దూరపు పరుగు పందెం) మన వైయస్సార్ కడప జిల్లా తరుపు ప్రాతనిధ్యం వహిస్తారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు; లక్ష్మి, రాఘవ, నాగేశ్వరరావు, సంజీవ్, శివ,సీనియర్ క్రీడాకారులు సికిందర్, సలీం సహకరించారని వారందరికీ నిర్వాహకులు ఆహ్మర్ భాష , కార్యదర్శి భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ మరియు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ధన్యవాదాలు తెలిపారు.

## స్వామివారికి ధనుర్మాస పూజలు

రామసముద్రం డిసెంబర్ 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలో శ్రీలక్ష్మి జనార్ధన స్వామి ఆలయంలో ధనుర్మాసం 3 వ రోజు గురువారం తెల్లవారిజామున ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ తిరుప్పావై పారాయణం వేద మంత్రాలతో నిర్వహించారు. అర్చనలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ మాట్లాడుతూ ధనుర్మాసం మంగళవారం నుండి ప్రారంభం అయ్యిందని బుదవారం స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తామని జనవరి 14 న ధనుర్మాసం ముగింపు అవుతుందని, ప్రతి రోజు స్వామివారికి విశేష కైంకర్యాలు నిర్వహించడం జరుగుతుందని బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తామని ధనుర్మాసం సందర్భంగా స్వామి వారికి విశేష నైవేద్యం లుగా దోస, బెల్లం, సునుండాలు, సీరా, పొంగల్ వంటి ప్రసాధాలను స్వామివారికి నివేదిస్తామన్నారు. ధనుర్మాసం నకు విశేష ప్రాధాన్యం ఉన్నదని పురాణాలు ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీ మహావిష్ణు వును ప్రత్యేకంగా ప్రార్తిస్తారని అప్పుడు స్వామి వారు దేవతలకు, ఋషులకు ప్రత్యక్ష మై వరాలు ఇవ్వడం జరుగుతుందని పురాణాలు చెపుతున్నాయి.

## అనవసర ఫిర్యాదు దాఖలు సుప్రీం కోర్టు జరిమానాతో కూడిన తీర్పు

(మహారాష్ట్ర అండ్ గోవా బార్ కౌన్సిల్‌కు రు.50 వేలు జరిమానా)

బద్వేలు లీగల్, డిశంబరు 18 ప్రభాతవార్త:

మహారాష్ట్ర మరియు గోవా బార్ కౌన్సిల్ (బి.సి.యం.జి) ఓ న్యాయవాదిపై అనవసరమైన పిర్యాదును స్వీకరించినందుకు సుప్రీం కోర్టు సెప్టెంబరు నెల 24వ తేదీన రు.50 వేలు జరిమానాను విధిస్తూ ఈ మొత్తాన్ని విచారణ ఎదుర్కొన్న న్యాయవాదికి చెల్లించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. న్యాయవాదిపై క్రమశిక్షణా చర్యలు నిలిపివేసిన బాంబే హైకోర్టు ఆదేశాన్ని అప్పీలు చేస్తూ బి.సి.యం.జి దాఖలు చేసిన అప్పీలు విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్‌నాధ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ ఉత్తర్వును జారీ చేసింది. వివరాలలోకి వెళితే... 1985వ సంవత్సరంలో ఓ సివిల్ దావాలో పరిష్కార నిబంధనలకు సంబంధించి న్యాయవాది దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని ఆరోపిస్తూ మహారాష్ట్ర మరియు గోవా బార్ కౌన్సిల్ ముందు ఓ పిర్యాదు దాఖలు కాగా ఈ వ్యవహారంలో న్యాయవాది వాది తరుపున వ్యవహరించాడు. జూలై 01, 2005 నాటి అంగీకార పత్రములోని నిబంధనలు మరియు ఆగష్టు 24, 2005 నాటి అనుబంధ నిబంధనల విషయములో తనను మోసం చేశారని పిర్యాదుదారు పేర్కొన్నాడు. తన ఆస్తిని ఆ నిబంధనలలో మోసపూరితంగా చేర్చారని కూడా ఆరోపించాడు. 2023 జూలై 06న బి.సి.యం.జి పిర్యాదును పరిష్కారం కోసం బార్ కౌన్సిల్ న్యాయవాదుల చట్టం-1961 లోని సెక్షన్-35 క్రింద క్రమశిక్షణా కమిటీకి సూచించింది. బాంబే హైకోర్టులో న్యాయవాది ఈ ఉత్తర్వులను అప్పీలు చేశారు. పిర్యాదుదారు లేదా అతని తండ్రి లేదా తండ్రికి చెందిన సంస్థ 1985 వ్యాజ్యములో పార్టీ కాదని హైకోర్టు పేర్కొంది. సదరు కేసులోని మోసాన్ని వాది తరుపున ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాదికి ఎలా ఆపాదిస్తారని ప్రశ్నించింది. గీతారామానుగ్రహ శాస్త్రీ వర్సెస్ బార్ కౌన్సిల్ ఆఫ్ మహారాష్ట్ర, గోవా కేసులో హైకోర్టు తన మునుపటి తీర్పుపై ఆధారపడి ఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రత్యర్థి, న్యాయవాది మెడలు వంచేందుకు క్రమశిక్షణా పిర్యాదులు దాఖలు చేసే అలవాటు పెరుగుతున్నట్లు ఆ కేసులో హైకోర్టులో పేర్కొనింది. ప్రాథమికంగా న్యాయవాదికి ఎటువంటి మోసం ఆపాదించబడలేదని క్రమశిక్షణా కమిటీకి పంపించేందుకు బార్ కౌన్సిల్‌కు ఎటువంటి కారణం లేదని హైకోర్టు పేర్కొంది. అందువల్ల హైకోర్టు న్యాయవాదిపై తదుపరి క్రమశిక్షణా చర్యలను నిలిపివేసింది. ఈ ఉత్తర్వుకు వ్యతిరేకంగా బి.సి.యం.జి సుప్రీం కోర్టులో ప్రస్తుత ఎస్.ఎల్.పి.ని దాఖలు చేసింది. (బార్ కౌన్సిల్ ఆఫ్ మహారాష్ట్ర అండ్ గోవా ఎదిరి రాజీవ్ నరేష్ చంద్ర నరుల అండ్ అదర్స్ ఎస్ఎల్‌పి(సి) నెం.27606/2023)

## ఆకట్టుకున్న సైన్స్ ఫేర్



నందలూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

మండల స్థాయిలో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫేర్) అందరినీ ఆకట్టుకుంది. రాయచోటి డిప్యూటీ డీఈఓ నాగయ్య నాగిరెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సైన్స్ ఫేర్ ను ప్రారంభించారు. ఈ సైన్స్ ఫేర్‌లో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తమ వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. మొత్తం ఏడు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను చాటుకున్నారు. ప్రతి విభాగంలో ఎంపికైన ఉత్తమ వైజ్ఞానిక ప్రదర్శనలు శనివారం జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటాయని డిప్యూటీ డీఈఓ నాగయ్య తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అనంతకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణతో పాటు సైన్స్, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా నందలూరు జూనియర్ కళాశాల అధ్యాపకులు రామ్మోహన్ రెడ్డి, సురేష్, సమతలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## మంత్రి లోకేష్ రుణపడి ఉంటాం

పులివెందుల డిసెంబర్ 18 ప్రభాత వార్త :



దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలకు అత్యంత ఆర్థిక భారంగా తయారైన ఫైర్ సంబంధించిన నిరభ్యంతర సర్టిఫికెట్ విషయంలో గౌరవనీయులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం తీసుకున్నారని వైయస్సార్ కడప జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దాసరి భానుప్రకాష్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాత విధానంలో ఏదైనా పాఠశాల బిల్డింగ్ గతంలో అయితే ప్రతి ఏడాది ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి మొదటి అంతస్తు వరకు అనుమతి తీసుకోవాల్సి ఉండేది .ఇది చాలామంది నిరుద్యోగ యాజమాన్యాలకు చాలా భారంగా ఉండేది. కానీ మంత్రి లోకేష్ చొరవతో 30 మీటర్ల ఎత్తు లోపు ఉన్న పాఠశాల భవన నిర్మాణాలకు సంబంధించి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి నిరభ్యంతర సర్టిఫికెట్ తీసుకునే వెసులుబాటు కల్పించారు. మంత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రైవేట్ విద్యాసంస్థల భవిష్యత్తుకు భరోసా కల్పించినట్లయింది. అతి త్వరలో ప్రైవేట్ విద్యాసంస్థల లోని అన్ని యూనియన్లను సంప్రదించి మంత్రిని ఎమ్మెల్సీల సహకారంతో కలిసి ఆయనకు ఒక వేదికగా ధన్యవాదాలు చెప్పే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్ట బోతున్నామని గ్రంథాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ తెలిపారు.

## మహిళల రక్షణపై అవగాహన శిబిరం

ముద్దనూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త:



మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తకోటల వీధిలో గురువారం జిల్లా ఎస్పీ షెల్కే నచ్చికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సిఐ నగేష్ బాబు మహిళల రక్షణపై సమావేశం చేపట్టి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలపై సమాజంలో ఏదో ఒక సందర్భంలో అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని అత్యాచారాల పైన అప్రమత్తంగా మెలిగి విపత్కర సమయాలలో ప్రతి ఒక్కరూ తమ చరవానిలో 100, 112, 1930. వంటి అత్యవసర నెంబర్లను అందుబాటులో ఉంచుకొని అత్యవసర సమయాలలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్, స్థానిక మహిళాలు పాల్గొన్నారు.

## సుగవాసి ప్రసాద్‌బాబుకు శుభాకాంక్షలు

సిద్ధవటం డిసెంబర్ 18 ప్రభాతవార్త



రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుగా ఎంపికైన సుగవాసి ప్రసాద్ బాబుని కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాజంపేట నియోజకవర్గ సీనియర్ టిడిపి నేత,అన్నమయ్య జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాడే నాయకుడు కార్యకర్తల శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రసాద్ బాబు నాయకత్వంలో టిడిపికి మళ్లీ పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల సీనియర్ టిడిపి నాయకుడు కిరణ్ కుమార్, రాజంపేట నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కడితం రామమోహన్ నాయుడు, సిద్ధవటం మండల టిడిపి యువనాయకుడు పుత్తా శివానంద, మాధవరం టిడిపి యూనిట్ ఇంచార్జి గూండ్ల నాగేంద్ర బాబు,మంటపంపల్లె యూత్ ప్రతాప్ రెడ్డి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.